తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
సోమవారం
24 ఫిబ్రవరి 2025
పేజీలు : 08
Follow :

ప్రచారానికి దూరం.. పదవుల కేటాయింపుపై ఆగ్రహం

## ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డికి తలనొప్పి

# షాకిస్తున్న కమలం క్యాడర్

- జిల్లాలకు కొత్త అధ్యక్షుడి నియామకాలపై సీనియర్ల అలక
- బయట నుండి వచ్చినవారినే అధ్యక్షులుగా ఎంపిక చేయడంపై గుస్సా
- అంజిరెడ్డికి దొరకని సీనియర్ల, పార్టీ శ్రేణుల సహకారం

పూర్తి కథనం మెయిన్‌లో..






ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ దగ్గర పడుతున్న వేళ బీజేపీ అభ్యర్థి అంజిరెడ్డి పరిస్థితి ఎంకి పెళ్లి సుబ్బి చావుకు వచ్చినట్టు తయారైంది. పార్టీ క్యాడర్‌ను పట్టించుకోకపోవడం, సమన్వయంలోనూ వెనుకబడటం వల్ల అన్నివేళ్లూ అంజిరెడ్డివైపే చూపుతున్నాయి. ఆయన వ్యవహార శైలి నచ్చక కొందరు.. పదవులు ఆశించి భంగపడ్డ మరికొందరూ.. ఇలా ఎక్కడ చూసినా బీజేపీలో నిరాశ వాతావరణం నెలకొంది. అంతర్గత కలహాలు, విభేదాల కారణంగా అంజిరెడ్డి తరపున పెద్దగా ప్రచారం చేసేవారే లేకుండా పోయారు. వలసొచ్చిన వారికే పెద్దపీట వేశారని అధ్యక్షుల నియామకం విషయంలో అసహన జ్వాలలు ఎగిసిపడుతుండగా.. సరిగ్గా ఎన్నికల వేళ ఒక్కొక్కరు అంజిరెడ్డికి షాకిస్తుండటం బీజేపీ పెద్దలను కలవరపరుస్తోంది. చాడ వేణుగోపాల్ రెడ్డి (జనంసాక్షి ప్రత్యేక ప్రతినిధి)

## ఏడుపాయల జాతరకై ఏర్పాట్లు

### ఆలయ ఈవో చంద్రశేఖర్



**పాపన్నపేట,ఫిబ్రవరి 23(జనంసాక్షి):** వన జాతరకు వనదుర్గా క్షేత్రం ముస్తాబవుతోంది.మెదక్ జిల్లా పాపన్నపేట మండలం నాగ్సాన్ పల్లి గ్రామం ఏడుపాయల వనదుర్గమ్మ దేవస్థానంలో జరిగే ఉత్సవాలు ఫిబ్రవరి 26 మహాశివరాత్రి దుర్గమ్మకు పట్టు వస్త్రాల సమర్పణ,27 బండ్లు తిరుగుట,28 రథోత్సవం సందర్బంగా ఘనంగా ఏర్పాట్లు చేస్తునట్లు ఆదివారం ఆలయ ఈవో చంద్రశేఖర్ తెలిపారు.ఆలయ పరిసరాలు పరిశుభ్రం చేశామని,మహిళా భక్తులు దుస్తులు మార్చుకునేందుకు వసతులు కల్పించామన్నారు.భక్తుల కోసం ఆర్టీసీ ప్రత్యేక బస్సులు తిరుగుతయాని,మహా వన జాతరకు భక్తులు విచ్చేసి వనదుర్గమ్మను దర్శించుకోవాలన్నారు.కళాకారుల ప్రత్యేక కార్యక్రమాలు ఉంటాయన్నారు.మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆదేశాల మేరకు పోలీస్,పంచాయతీ రాజ్,విద్యుత్, రెవెన్యూ వివిధ శాఖల అధికారుల సమన్వయంతో ఏర్పాట్లు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు.

## చారకొండ యువకుడి ఆధ్యాత్మిక బైక్ యాత్ర

### బైకుపై 3176 కిలో మీటర్ల కుంభమేళా యాత్ర విజయవంతం



**చారకొండ ఫిబ్రవరి 23 (జనంసాక్షి) :** నాగర్‌కర్నూల్ జిల్లా చారకొండ మండలానికి చెందిన పగడాల జగదీష్ , పగడాల నందం 3,176 కిలోమీటర్ల బైక్ యాత్రను విజయవంతంగా పూర్తి చేశారు. పగడాల జగదీష్, నందం స్వగ్రామం నుంచి బయల్దేరి ప్రయాగ్రాజ్, అయోధ్య, కాశీ వంటి పవిత్ర క్షేత్రాలను దర్శించుకుని తిరిగి చారకొండ గ్రామానికి చేరుకున్నారు. వారు మాట్లాడుతూ మేము కుంభమేళకు బైకుపై ప్రయాణించి కుంభమేళలో పాల్గొని విజయవంతంగా తిరిగి వచ్చినందుకు సంతోషంగా ఉందని అన్నారు. ఈ యాత్రలో ఆయన అనేక ఆధ్యాత్మిక అనుభవాలు పొందారు. మార్గమధ్యంలో జరిగిన సవాళ్లను అధిగమించి, ఎంతో పట్టుదలతో గమ్యాన్ని చేరుకున్నారు. ఈ ఆధ్యాత్మిక ప్రయాణం ద్వారా భక్తి మార్గంలో ఉన్న యువతకు స్ఫూర్తిగా నిలవాలని పగడాల జగదీష్, నందం ఆకాంక్షించారు. గ్రామస్తులు, కుటుంబసభ్యులు ఆయనను ఘనంగా సన్మానించారు. బైక్ ద్వారా ఇంతదూరం ప్రయాణించి పవిత్ర క్షేత్రాలను సందర్శించడం ఒక గొప్ప కార్యమని, ఈ యాత్ర ద్వారా గ్రామానికి గర్వకారణంగా నిలిచారని పలువురు ప్రశంసిస్తున్నారు.

## చేర్యాల ప్రాంత రైతుల కన్నీటికి కారకులెవరు..?

### తపాస్‌పల్లి జలాలతో చేర్యాల చెరువులు నింపాలి

మెయిన్‌లో..



మాజీ మంత్రి సహకారంతో..

## ఆలయ పునరుద్ధరణ

మెయిన్‌లో..



- భక్తులు కోరిన కోర్కెలు తీర్చే కేతకి సంగమేశ్వర స్వామి
- మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు కేతకి ముస్తాబు
- దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన కేతికి ఆలయం
- ఆలయ అధికారుల పర్యవేక్షణ నడుమ ప్రత్యేక ఏర్పాట్లతో ఉత్సవాలు

# శుభకరం.. బ్రహ్మోత్సవం








సంగారెడ్డి ప్రతినిధి, ఝురాసంగం ఫిబ్రవరి 23 (జనంసాక్షి)

పరమ శివుడు లింగరూపంలో ఉద్భవించిన రోజు మహా శివరాత్రి అని శివపురాణం చెబుతోంది. ఈరోజును శివుడి జన్మదినంగా భావిస్తారు. పగలు.. రాత్రి ఉపవాసం ఉండి, రాత్రికి జాగరణ చేయాలని, యథాశక్తి శివుడిని పూజించాలని భక్తులు ఆశిస్తారు. ఇలా చేస్తే.. ఏడాదిపాటు స్వామిని పూజించిన ఫలం దక్కుతుందని విశ్వాసం. నేడు మహా శివరాత్రి. జిల్లాలోని శైవ క్షేత్రాలు ఉత్సవాలకు సిద్ధమయ్యాయి. ఆద్యంత రహితుడు, నీలకంఠుడు, నిర్వికారాకారుడు, లయకారుడు ఇలా ఎన్ని నామాలతో కొలిచినా భక్తుల కటాక్షించే పరమశివునికి ఎంతో ప్రీతిపాత్రమైన మహాశివరాత్రి రోజు నీలకంఠుడు కి విశేష పూజలు జరగనున్నాయి.





## ప్రసిద్ధిగాంచిన కేతకి ఆలయం

సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గంలోని మండల కేంద్రమైన ఝరాసంఘం గ్రామంలో వేలసిన శ్రీ కేతకి సంగమేశ్వర స్వామి ఆలయం ప్రఖ్యాతి గాంచింది. కేతకి ఆలయా చరిత్ర స్కంద పురాణంలో చెప్పబడి ఉంది. బ్రహ్మ సృష్టి కార్యం పూర్తిచేసిన పిదప కేతకి వన (మొగిలి) ప్రాంతమున పరమేశ్వరుని ధ్యానం చేయగా బాణాలింగాకారుడైన శివుడు ప్రత్యక్షమై బ్రహ్మచే స్థాపించి కమండలంలోని జలముచే అభిషేకించబడిన బ్రహ్మదేవుని కొరికచే శ్రీ కేతకి (మొగిలి) వన ప్రదేశంలో శాశ్వతంగా భక్తుల పూజలు అందుకుంటానని వరము అనుగ్రహించినట్లు చెబుతున్నారు. కేతకి అను అప్సర శాప విమోచనమునుచే కేతకి వనం మొగలివనం)గా వెలసి బాణాలింగా కారుడగు పరమ శివుడు కేతకి పుష్పములచే పూజించ బడుతున్నాడని పురాణాలు చెబుతున్నాయి.

## అమృతగుండం.. అష్ట తీర్థం

పూర్వం ఈ స్థలంలో మహా పురుషులు యజ్ఞం చేసినట్టుగా చెబుతున్నారు. కృతాయుగమున సూర్యవంశపు రాజు శ్రీ కుపేంద్ర భూపాలుడు భయంకర మైన ఛర్మవ్యాధి బాధపడుతూ దేశంలోని అన్ని ప్రాంతాలలో గల



పుణ్యక్షేత్రాలను సందర్శించిన చర్మ వ్యాధి తగ్గక పోవడంతో చివరికి ఒకనాడు కేతకీ వనంకు వేట కోసం వచ్చి ఒక లేడిని చూసి తరు ముతూ ఈ ప్రదేశానికి వచ్చారు. ఇంత లో రాజుగారికి దాహం వేసి నీటికై వెతుకుతుండగా ఝరాగుండం కనబడింది. రాజుకి అందులోని నీరుత్రాగి కొంత సేపు సేదతీరి తిరిగి ఇంటి ముఖం పట్టాడు. ఇంటికి వెళ్లగానే భార్య చంద్రకళ ఏమి చర్మ రోగము ఎలా పోయిందని ప్రశ్నించింది. రాజుగారు తన వేట వృత్తాంతం చెప్పాడు. అటు పిమ్మట రాజు బానాలింగరూపుడగు శివున్ని స్మరించి ఆలయం వద్ద గుండం నిర్మా ణం ప్రారంభించారు . ఈ గుండంకు అమృతగుండం అనే పేరువచ్చింది. అప్పటినుంచి అమృత గుండం లో స్నానం చేస్తే చర్మ రోగాల నివారణే కాకుండా పాపాలు తొలగిపోతాయని భక్తుల ప్రగాఢ విశ్వాసం.

## అపురూపం.. లింగోద్భవం

మహాశివరాత్రి బ్రహ్మోత్స వాల్లో లింగోద్భవం మరో ప్రధాన ఘట్టం. కాలకూట విషప్రభావంతో ఉన్న శివుడు తిరిగి మేల్కొనడాన్నే లింగోద్భవంగా పిలుస్తారు. మహాశివ రాత్రి రోజు రాత్రి నంది వాహనంపై స్వామి ఊరేగింపునకు వెళ్లి తిరిగి వచ్చే సమయానికి పూజారులు 10 అభి షేకాలను నిర్వహిస్తారు. లింగోద్భవాన్ని 11వ అభిషేకంగా చేస్తారు. రెండుగంటల సమయంలో జరిగే ఈ ఉత్సవంలో పాల్గొనడానికి భక్తులు ఉత్సాహపడుతారు.

## మహాశివరాత్రి ఉత్సవాలు

ఝురాసంగం కేతకే ఆలయంలో ఈ నెల 23 ఆదివారం అంకురార్పణము, ద్వజారోహణం, విఙ్జేశ్వర పూజ, స్వామి వారికి రుద్రాభిషేకం, అమ్మవారికి కుంకు మార్చన, శిఖరపూజ, రాత్రి పల్లకిసేవ, భజనలు. 24 సోమవారం స్వామివారికి రుద్రాభిషేకం, అమ్మవారికి కుంకు మార్చన, రాత్రి పల్లకిసేవ భజనలు,25 న స్వామివారికి రుద్రాభిషేకం, అమ్మవారికి కుంకుమా ర్చన, సాయంత్రం 5 గంటలకు శేష వాహనసేవ, గ్రామ ఊరేగింపు, రాత్రి పల్లకి సేవ భజనలు. 26 న మహాశివరాత్రి అగ్నిప్రతిష్ట గణపతి హెూమం, స్వామివారికి అభిషేకం, రాత్రి లింగోద్భవ మహాన్యాస పూర్వక ఏకాదశి రుద్రాభిషేకం, పల్లకి సేవ భజనలు,

27న స్వామి వారికి అభిషేకం, అమ్మవారికి కుంకు మార్చన, రుద్ర స్వాహకార హెూమం, నవగ్రహ శాంతి హెూమం, సాయంత్రం నంది వాహన సేవ, రాత్రి 12 గంటలకు అగ్నిగుండం పూజ, అగ్ని ప్రతిష్ట 28న ఉదయం అగ్నిగుండం, స్వామివారికి అభిషేకం, అమ్మవారికి కుంకుమార్చన, సాయంత్రం పార్వతీ పరమేశ్వరుల కళ్యాణోత్సం, రాత్రి 10 గంటలకు స్వామివారి విమాన థోత్సవం, పల్లకి సేవ, స్వామివారికి అభిషేకం, అమ్మవారికి కుంకుమార్చన, పల్లకి సేవ, భజనలు మార్చ్ 3 న స్వామివారికి అభిషేకం, అమ్మవారికి కుంకుమార్చన, లక్ష బిల్వార్చన, అన్నదానం, పల్లకి సేవ కార్యక్రమాలు ఉంటాయని ఆలయ నిర్వాహకులు తెలిపారు.

## కేతకి బ్రహ్మోత్సవాలకు ఏర్పాట్లు పూర్తి : శివ రుద్రప్ప, ఆలయ కార్య నిర్వహణ అధికారి




మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు పురస్క రించుకొని ఆలయానికి వచ్చే లక్షలాది భక్తుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశాం. వివిధ ప్రాంతాల నుంచి వచ్చే భక్తుల సౌకర్యం కోసం ప్రత్యే క క్యూలైన్లు, తాగునీరు, చలువ పందిళ్లు ఏర్పాటు చేశాం. అమృత గుండంలో భక్తులు స్నానాల చేసే దగ్గర ఇబ్బందులు తలెత్త కుండా ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నాం. జాతర కోసం ఆర్టీసీ అధికారులు ప్రత్యేక బస్సులను నడిపి స్తున్నారు. శానిటేషన్పై ప్రత్యేక శ్రద్ధ చూపి స్తున్నాం. భక్తులకు అందు బాటులో లడ్డు ప్రసాదాలు, వైద్య శిబిరాలు ఏర్పాటు-చేస్తున్నాం. పోలీసుల సహకారంతో శాంతిభద్రత లకు ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేస్తున్నాం. ఆలయ సిబ్బంది, పోలీసులకు భక్తులు సహకరించి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని కోరారు.

# విద్యాపీఠంలో 1.08 కోటి రుద్రాక్షల శివలింగం ఆవిష్కరణ

**సంగారెడ్డి ప్రతినిధి, ఫిబ్రవరి 23 (జనంసాక్షి) :** సంగారెడ్డి మండలం ఫసల్వాది సమీపంలోని శ్రీ జ్యోతిర్వాస్తు విద్యా పీఠం లో ఆదివారం సాయంత్రం 1.08 రుద్రాక్షలతో తయారుచేసిన రుద్రాక్ష శివలింగాన్ని ఆవిష్కరించారు. మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. కోటి రుద్రాక్ష మహోత్సవం గురించి ఎంపీకి విద్యాపీఠం వ్యవస్థాపకులు డాక్టర్ శ్రీ మహేశ్వరి శర్మ సిద్ధాంతి వివరించారు. 18.06 అడుగుల రుద్రాక్ష శివలింగాన్ని తయారు చేసినట్లు చెప్పారు. మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ఈనెల 26వ తేదీన ఆశ్రమకు వచ్చే ప్రతి భక్తుడు కోటి రుద్రాక్ష శివలింగానికి అభిషేకం చేసి అవకాశము కల్పిస్తున్నట్లు చెప్పారు. అంతకుముందు సరస్వతి దేవి అమ్మవారి గ్రామోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్, బిజెపి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి, డి సి సి బి ఉమ్మడి జిల్లా వైస్ చైర్మన్ పట్న మాణిక్యం, జ్యోతిర్వాస్తు విద్యాపీఠం సభ్యులు తోపాజి అనంత కిషన్ పీఠం సభ్యులు పాల్గొన్నారు.



## పలు పెళ్లిళ్లకు హాజరైన ఎమ్మెల్యే



**మెదక్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 23(జనం సాక్షి ):** జిల్లాలోని కొల్చారం మండలం కిష్టాపూర్ గ్రామానికి చెందిన తాజా మాజీ సర్పంచ్ గోదావరి ఆహ్వానం మేరకు మాచవరం సమీపంలోని శ్రీ రాజరాజేశ్వరి ఫంక్షన్ హాల్లో ఆదివారం జరిగిన వివాహవేడుకకు ఎమ్మెల్యే సునితాలక్ష్మారెడ్డి హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు. అలాగే మండల కేంద్రమైన వరిగొంతం గ్రామానికి చెందిన బాలయ్యల వాళ్ళ గోపాల్ కుమారుని (రామకృష్ణ వివాహం కీర్తనతో) కొల్చారం లోని బాబా ఫంక్షన్ హాల్ లో జరిగింది. ఈ వివాహానికి ఎమ్మెల్యే సునితాలక్ష్మారెడ్డి హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ జెడ్పీటీసీ సంతోష్ మేఘమాల,రాజా గౌడ్,ఆది లక్ష్మయ్య, ఎల్లమయ్య,మహేష్,గోవర్ధన్ నియోజకవర్గ స్థాయి ప్రజా ప్రతినిధులు హాజరుకావడం జరిగింది. కిష్టపూర్ గ్రామ బి ఆర్ ఎస్ పార్టీ మాజీ ఉప సర్పంచ్ కొండాపురం కిష్టయ్య కుమారుడు పెళ్లికి మాజీ జడ్పీటీసీ మేఘమాల సంతోష్ కుమార్ , యూత్ ప్రెసిడెంట్ సంతోష్ రావు, గ్రామ మాజీ సర్పంచి తిరునాగరి గోదావరి వేంకట్రాములు, పార్టీ వైస్ ప్రెసిడెంట్ నాగరాజు సీనియర్ నేతలు ఎస్.రాజయ్య, ఏ.రవి ,యం. నరేందర్, ఇ.నర్సింలు, యన్ పొచయ్య, మహిళా సోదరీమణులు యన్ పుష్పరాణి, పి.యాదమ్మ, టి నిర్మల, యన్ సత్తమ్మ తదితరులు పాల్గొన్నరు.

## భారీ మెజారిటీతో పట్టభద్రులు నరేందర్ రెడ్డిని గెలిపించాలి

### కాంగ్రెస్ శ్రేణులు విస్తృత ప్రచారం



**బెజ్జంకి,ఫిబ్రవరి23,(జనం సాక్షి):** మండల కేంద్రంలో ఆదివారం దాచారం గ్రామం లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి(అల్ఫోర్స్)వూట్కూరు నరేందర్ రెడ్డి కి మద్దతుగా విశృతస్థాయిలో ప్రచారం నిర్వహించారు.ఎమ్మెల్సీ ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించాలని పట్టభద్రులను కోరడం జరిగింది.నరేందర్ రెడ్డి గెలుపుతోనే నిరుద్యోగ సమస్యలు తీరుతాయని అన్నారు.పట్టబద్రులు ప్రతి ఒక్కరు తమ అమూల్యమైన మొదటి ప్రాధాన్యత ఓటుని వూట్కూరు నరేందర్ రెడ్డి కి వేయాలని ఇంటింటి కి ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఒగ్గు దామోదర్, మండల అధ్యక్షులు ముక్కిసరత్నాకర్ రెడ్డి,ఏఎంసి వైస్ చైర్మన్ చిలివేరు శ్రీనివాస్ రెడ్డి,యూత్ అధ్యక్షులు కర్రవుల సందీప్,బైర సంతోష్, రాజమల్లు, సంతోష్, మహేందర్, లింగం, మహిపాల్, రాములు, పర్శరాములు, రాజేశం, అజయ్, చెందయ్య, మల్లేశం, రామచేంద్రం, తదితరులు పాల్గొన్నారు.

## షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం



**రేవల్లి (జనంసాక్షి) :** ఏదుల మండలంలోని చెన్నారం గ్రామంలో ఫిబ్రవరి 11వ తేదీన రాత్రి సమయంలో బంకల జ్యోతి ఇల్లు అకస్మాత్తుగా కరెంట్ షాట్ సర్క్యూట్ తో ఇల్లు దగ్దం కావడంతో ఇంట్లో ఉన్న సామాను పూర్తిగా కాలిపోయి ఆస్తి నష్టం జరిగిందని తెలుసుకున్న మాజీ వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఘటన జరిగిన స్థలాన్ని పరిశీలించి, కుటుంబ సభ్యులకి 10,000 రూపాయలు విరాళం అందజేసి బాధితులకు ధైర్యం చెప్పారు. అనంతరం విద్యుత్ అధికారులతో కూడా మాట్లాడి పరిహారం వచ్చేవిధంగా ప్రయత్నం చేస్తానని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో చెన్నారం మాజీ ఎంపిటిసి రాజురెడ్డి, మాజీ సర్పంచ్ రమేష్ యాదవ్, మండల ముదిరాజ్ సంఘం నాయకులు బుచ్చిదాస్, మండల మైనార్టీ సంఘం నాయకులు మహమ్మద్, సత్తార్, గ్రామ బిఆర్ఎస్ నాయకులు ఈశ్వరయ్య, పెద్ద రాముడు, బత్కయ్య, రాములు, నాగభూషి, డ్రైవర్ వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

## సనాతన ధర్మమే నిలుస్తుంది

### దుద్యాల అంబిక శివయోగి మాహరాజ్



**నారాయణఖేడ్: ఫిబ్రవరి 24 (జనం సాక్షి) :** సనాతన ధర్మమే నిలుస్తుందని దుద్యాల అంబికా శివయోగి మహారాజ్ విశ్వబ్రహ్మేంద్ర సిద్దిపేట పీఠాధిపతి ధర్మ ధ్వజ మహారాజ్, బ్రహ్మశ్రీ గురురాజు శర్మలు అన్నారు. ఆదివారం నారాయణఖేడ్ నియోజకవర్గ శివ స్వాములు స్థానిక మంగల్ పేట్ భవాని ఆలయం నుంచి చారిత్రాత్మక కాశీనాథ్ ఆలయం వరకు నిర్వహించిన మహా పాదయాత్ర కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. సనాతన హిందూ ధర్మాన్ని ఏ శక్తి కూడా తగ్గించలేదని, ఎంతమంది ఎన్ని ప్రయత్నాలు చేసినా సనాతన ధర్మమే నిలుస్తుంది,గెలుస్తుందని చెప్పారు. శివ స్వాములు నిర్వహించినటువంటి మహా పాదయాత్ర ఆధ్యాత్మిక శివతత్వాన్ని పెంపొందించిందని ప్రతి మానవుడు జీవితంలో ఒక్కసారైనా 41 రోజులు శివదీక్ష చేయాలన్నారు. శివుని ఆరాధిస్తే జీవితంలో అన్ని శుభాలు కలుగుతాయన్నారు. ప్రతి కుటుంబం నుంచి ఒక చత్రపతి శివాజీ మహారాజ్ తయారు కావాలని చెప్పారు. కులాల కుమ్ములాటకు పోకుండా హిందువులంతా ఒక తాటికి పైకి రావాలన్నారు. కార్యక్రమంలో నారాయణఖేడ్ నియోజకవర్గ వివిధ మండలాల శివ స్వాములు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన విటిజిసెట్ సెట్

**మునిపల్లి,ఫిబ్రవరి23(జనం సాక్షి ):** ఆదివారము నిర్వహించిన విటిజిసెట్ ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా ముగిసిందని బుదేరా మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ బి.మాధవి తెలిపారు. అర్హత పరీక్ష రాసేందుకు మొత్తం261 మంది విద్యార్థులు దరఖాస్తులు చేసుకోగా 245 మంది విద్యార్థులు హాజరై పరీక్ష రాయటం జరిగిందని అన్నారు.93.86 హాజరు శాతంగా నమోదైంది పేర్కొన్నారు.



## అంగన్‌వాడీలో పుట్టినరోజు వేడుకలు



**అయినవిల్లి (జనంసాక్షి, రవితేజ) :** అంబేద్కర్ కోనసీమ జిల్లా అయినవిల్లి మండలంలో జ్ఞానజ్యోతి కార్యక్రమంలో భాగంగా ఆంగన్వాడీ టీచర్లతో పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. రిసోర్సు పర్సన్ ఆధ్వర్యంలో శిక్షణ ద్వారా వివరించారు. అంగన్వాడీ టీచర్లలో పి.పరలక్ష్మి, అంగన్వాడి టీచర్లకు తలపై రంగురం గుల టోపీలు ధరింపచేశారు. కేకు కట్ చేసి వేడుకలు జరిపారు. అక్కడున్న వారితో జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. స్వీట్లు, బిస్కట్లు పంచారు. ఈ వేడుకల్లో ఎంఈఓ పి. శ్రీనివాస్, రిసోర్స్ పర్సన్స్ పసు పులేటి శ్రీనివాస్, బీర సందీప్, పల్లంరాజు, అంగన్వాడీ సూపర్వైజర్లు పాల్గొన్నారు. సోమవారం రోజున సీమంతం కార్యక్రమం జరుపుతున్నట్టు ఎంఈఓపి తెలియజేశారు. జ్ఞానజ్యోతి కార్యక్రమంలో నైపుణ్యాన్ని ఎలా పెంచుకోవాలో అనే విషయాలను, ఐసీడీఎస్ ముఖ్య ఉద్దేశాలను డీఆర్‌పీ సందీప్ వివరించారు.

## విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి



**మెదక్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 23(జనం సాక్షి ):** మెదక్ జిల్లా కొల్చారం మండలం రంగంపేట గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర అండ్ హార్డ్వేర్ షాప్ పక్కన రాధా స్టీల్ టీఎంటీ కి సంబందించిన అడ్వర్టైజ్మెంట్ బోర్డు ఫిట్ చేస్తుండగా విద్యుత్ షాక్ తో ఒక వ్యక్తి మృతి చెందాడు. కొల్చారం ఎస్సై మమ్మద్ గౌస్ తెలిపిన వివరాల ప్రకారం... హైదరాబాద్ ఉప్పుగూడకు చెందిన మొగుడంపల్లి నవీన్ కుమార్(45), అతనితోపాటు పత్తి రాజు, కొడారి వంశీ రంగంపేటలోని శ్రీ వెంకటేశ్వర ట్రేడర్స్ అండ్ హార్డ్వేర్ షాపు పక్కన రాధా స్టీల్ టిఎంటి కంపెనీకి అడ్వటైజ్మెంట్ బోర్డు ఫిట్ చేయుచుండగా (పత్తి రాజు, వంశీ) బిల్డింగ్ పై కుడివైపు ఉండగా, నవీన్ కుమార్ బిల్డింగ్ ఎడమవైపు 20 ఫీట్ల పొడవు, 4 ఫీట్ల వెడల్పు గల అడ్వర్టైజ్మెంట్ బోర్డును పైకి లేపే క్రమంలో ప్రమాదవశాత్తు పైన గల కరెంటు సర్వీస్ వైర్ కు తగలగా రెండు చేతులకు ప్రమాదవశాత్తు కరెంటు షాక్ తగిలి క్రింద పడిపోయాడు.అతనిని రాజు, వంశీ చికిత్స గురించి ఆటోలో మెదక్ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకుపోగా అక్కడ డ్యూటీ డాక్టర్ నవీన్ కుమార్ చెక్ చేసి మరణించినాడని ధ్రువీకరించారు.మృతుని కుటుంబీకుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై మహమ్మద్ గౌస్ తెలిపారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎంపీ చామల



**చేర్యాల, ఫిబ్రవరి 23 (జనంసాక్షి) :** చేర్యాల మండలంలోని వీరన్నపేట గ్రామ నిరుపేద కుటుంబానికి చెందిన చింతల కల్పన-శ్రీకాంత్ ల వివాహ వేడుకలు ఆదివారం చేర్యాల పట్టణంలోని షాది ఖానాలో అంగరంగ వైభవంగా జరిగాయి. ఈవేడుకలకు భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. వారి వెంట వీరన్నపేట తాజా మాజీ సర్పంచ్ కొండపాక భిక్షపతి ఉన్నారు.

# అందరికన్నూ.. కొమరయ్యపైనే..!!

## టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీసీ అభ్యర్థికి అనూహ్య మద్దతు

- సామాన్యుడికి అన్ని ప్రాంతాల్లో సాదర ఆహ్వానాలు
- రేపటితో ముగియనున్న ఎన్నికల ప్రచార పర్వం
- కీలకంగా మారిన 16 ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల మద్దతు
- మల్క కొమురయ్య గెలుపు ఖాయం : ఎంపీ అరవింద్
- ఎమ్మెల్సీ జీతాన్ని ప్రభుత్వ పాఠశాలలకు వెచ్చిస్తా : కొమరయ్య




**కరీంనగర్/ నిజామాబాద్, ఫిబ్రవరి 23 (జనంసాక్షి) :** ఛత్రపతి శివాజీ మహరాజ్ జయంతిని పురస్కరించుకుని నిజామాబాద్ నగరంలో అధ్యాపక ఉపాధ్యాయ సమ్మేళనం ఆదివారం నిర్వహించారు. బిజెపి టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమరయ్య, టీపీయూఎస్, బీసీటీయూ, టీటీయూ తదితర సంఘాల జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, అధిక సంఖ్యలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మల్క కొమరయ్య మాట్లాడుతూ.. 'విజ్ఞుల్కైన ఉపాధ్యాయులారా ఒక్కసారి ఆలోచించండి. గతంలో గెలిచిన ఎమ్మెల్సీలు ఎవరూ మిమ్మల్ని పట్టించుకోలేదు. ఈసారి కచ్చితంగా బిజెపి అభ్యర్థిగా పలు ఉపాధ్యాయ సంఘాలు బలపరిచిన నన్ను గెలిపించి మండలికి పంపితే మీ సమస్య పరిష్కారానికి కృషి చేస్తా. కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం సహకారంతో రాష్ట్ర ప్రభుత్వం మీద నిరంతరం



పోరాటం చేస్తా. గత ప్రభుత్వాలు భ్రష్టుపట్టించిన విద్యావ్యవస్థ ప్రక్షాళనకూ, నిధుల్లేక నీరసిస్తున్న పాఠశాలలూ, ఇబ్బందులు పడుతున్న ఉపాధ్యాయుల విషయమై గొంతువిప్పుతా. ఈ ఒక్కసారి అవకాశమిచ్చి చూడండి అన్నింటినీ పరిష్కరించే బాధ్యత నా భుజాలపై వేసుకుంటా' అని కొమరయ్య హామీనిచ్చారు. పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో డిఎస్సీ వేయలేదని, ప్రైవేట్ కళాశాలల యాజమాన్యలకు ఫీజు రీయంబర్స్‌మెంట్ రాక ఇబ్బందులు పడుతున్నారని చెప్పిన కొమరయ్య.. తనకు వచ్చే ఎమ్మెల్సీ జీతాన్ని మండలాల్లోని ప్రభుత్వ పాఠశాలలకు వెచ్చిస్తానన్నారు.

**గత ప్రభుత్వాలు న్యాయం చేయలేదు : ధర్మపురి అరవింద్, నిజామాబాద్ ఎంపీ**

ఈ నెల 27న జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్కా కొమరయ్యను ఆశీర్వదించి గెలిపించాలని నిజామాబాద్ పార్లమెంట్ సభ్యుడు ధర్మపురి అరవింద్ కోరారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని మున్నూరుకాపు సంఘంలో చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా నిర్వహించిన ఉపాధ్యాయుల సమ్మేళనంలో ఆయన మాట్లాడారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ గెలుపు ఖాయమన్నారు. రాష్ట్రంలోని రైతులను, ప్రజలను ఇబ్బందుల పాలు చేసిన బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు ఉపాధ్యాయులకు ఎలాంటి న్యాయమూ చెయ్యలేదన్నారు. అందువల్ల బీజేపీ అభ్యర్థి అభ్యర్థి మల్క కొమరయ్యను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.



**కరీంనగర్, మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్ జిల్లాల** ఉపాధ్యాయ నియోజకవర్గ ఎన్నికల ప్రచార పర్వం చివరిదశకు చేరింది. రేపు సాయంత్రంతో ఈ ప్రక్రియ ముగియనున్నది. ఈ క్రమంలో చివరి నిమిషంలో టికెట్ ప్రకటించినా బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమరయ్యకు అన్ని ప్రాంతాల్లో అపూర్వ స్పందన లభిస్తోంది. ఏ జిల్లాకు వెళ్లినా టీచర్లు, అధ్యాపకులు సాదరంగా ఆహ్వానిస్తున్నారు. తమ సమస్యలన్నీ ఏకరువు పెట్టి, మండలిలో కొమరయ్య గొంతు వినిపిస్తారని విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే 16 టీచర్, అధ్యాపక సంఘాలు, బీసీ సంఘాలు కొమరయ్యకు మద్దతు ప్రకటించగా.. ఓటర్ల నుంచి రోజురోజుకూ అంతకుమించి స్పందన కనబడుతోంది. ఆయా సంఘాల కార్యకర్తలతో పాటు బీజేపీ, దాని అనుబంధ సంఘాల వేలాది మంది కార్యకర్తలు ప్రచార కార్యక్రమంలో నిమగ్నమయ్యారు. కేవలం తక్కువ సమయంలోనే మిగిలిన సంఘాల నేతల కంటే కొమరయ్యకు మంచి స్పందన లభిస్తోంది. ఈ క్రమంలోనే అందరి కన్నూ కొమరయ్య వైపునకు మళ్లినట్లు స్పష్టమవుతోంది.

## విజేతలకు బహుమతులు అందజేత



**మక్తల్, ఫిబ్రవరి 23 (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్ర సైక్లింగ్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు పి .మల్లారెడ్డి, బి. విజయ కాంతారావు ఆదేశాల మేరకు నారాయణపేట జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బి. గోపాలం ఆధ్వర్యంలో ఈనెల 9న నారాయణపేట జిల్లా స్థాయి మౌంటెన్ సైక్లింగ్ పోటీలు బాలబాలికలకు నిర్వహించిన 10 కిలోమీటర్ల పోటీలలో గెలుపొందిన విజేతలకు ఆదివారం సత్యసాయి మందిరంలో జిల్లా ప్రధాన కార్యదర్శి విశ్రాంత పి ఈ టి, బి. గోపాలం మెడల్స్ అందజేసి రాష్ట్రస్థాయి సైక్లింగ్ మౌంటెన్ పోటీలకు ఎంపికైన వారిని అభినందించారు. రాష్ట్రస్థాయి మౌంటెన్ సైకిలింగ్ పోటీలకు ఎంపికైన బాల బాలికలు మార్చి 7 నుండి 9 వరకు హైదరాబాద్ ఉస్మానియా యూనివర్సిటీ ఆక్సిజన్ పార్క్ మట్టి రోడ్డులో జరుగు రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటారని ఆయన తెలిపారు. జిల్లా ప్రధాన కార్యదర్శి బి. గోపాలం మాట్లాడుతూ ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా నుండి కేవలం నారాయణపేట జిల్లా నుండి మాత్రమే ప్రతి సంవత్సరము సైకలింగ్ పోటీలలో రాష్ట్రస్థాయిలో, జాతీయస్థాయిలో బాల బాలికలు పాల్గొనుటకు స్వంత ఖర్చులతో పంపిస్తున్నానని ఆయన సంతోషాన్ని వ్యక్తపరిచారు .సైకిల్ తొక్కడం మూలంగా సంపూర్ణ ఆరోగ్యము, శారీరకద్రుడత్వము, జ్ఞాపకశక్తి పెరుగుతుందని మానసిక ఉల్లాసము కలుగుతాయని అన్నారు. తల్లిదండ్రులు చదువుతోపాటు తమ పిల్లలు క్రీడల్లో పాల్గొనే విధంగా ప్రోత్సహించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఈటిలు రమేష్ కుమార్, మీనా కుమారి, గాయత్రి, క్రీడాకారులు పాల్గొన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**33 ఏళ్ల తర్వాత ఒకే వేదికపై కలుసుకున్న విద్యార్థులు**

**గురువులను సత్కరించిన పూర్వ విద్యార్థులు**



**చేర్యాల, ఫిబ్రవరి 23 (జనంసాక్షి) :** చేర్యాల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జడ్పీహెచ్ఎస్ పెద్దమ్మ గడ్డ 1991-1992 బ్యాచ్ కు సంబంధించిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఆదివారం వివేకానంద గార్డెన్ లో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా గురువులను ఘనంగా సత్కరించి వారి ఆశీర్వచనాలను తీసుకుని ఆనాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ.. పూర్వ విద్యార్థులు ఒకే వేదికపై కలుసుకోవడం నిజంగా అభినందనీయని, చిన్ననాటి పాఠశాల జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ నాడు పాఠశాలలో జరిగిన సంఘటనలు,సన్నివేశాలు, మరుపురాని మధుర స్మృతులను నెమరు వేసుకుంటూ పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం విజయవంతంగా జరిగింది. ఈ కార్యక్రమంలో పూర్వ ఉపాధ్యాయులు శ్రీరాం నవరత్నం, అంజయ్య, కే.వీ.ఎన్ రెడ్డి, నారాయణ రెడ్డి, వెంకట నర్సయ్య, పూర్వ విద్యార్థులు వంగర వేణుగోపాల్, బురగోని తిరుపతి గౌడ్, తాటికొండ పంచాక్షరి, ఎండి. మున్వర్, వీరబత్తిని రమేష్, ఇప్పకాయల రమేష్, మంచాల కొండయ్య, కాసుల రవి, ఎస్. కర్ణాకర్ రెడ్డి, కాటం కనకయ్య, బండి రమేష్ గౌడ్, టీ. పర్శరాములు గౌడ్, రమణ రెడ్డి,పాల్గొన్నారు.



# నాణ్యత లేని మేకల మాంసం అమ్ముతున్నవారిపై చర్యలు చేపట్టాలి



**మహమ్మదాబాద్ ఫిబ్రవరి 23(జనంసాక్షి)** మండలంలో వివిధ గ్రామాలలో సామాన్య ప్రజలు మాంసం తినకుండా ఇష్ట రాజ్యాంగ ధరలు పెంచి అమ్ముతున్న వారిపై అధికారులు చర్యలు తీసుకోవాలి.మాంసం విక్రయ దారులు నాణ్యతలేని మాంసం విక్రయిస్తున్నారని వినియోగదారులు మండిపడుతున్నారు.గత వారం క్రితం ఓ వినియోగదారుడు మాంసం తీసుకెళ్లి వండుతుండగా బురుగు రావడంతో అనుమానంతో పరిశీలించగా వాసన వచ్చిందని ఇదేమని విక్రయదారుడిని అడగగా నీ డబ్బులు వాపస్ ఇస్తానని దురుసుగా మాట్లాడారు. ఆదివారం రంజాన్ అలీ అనే వినియోగదారుడు రెండు కిలోలు మటన్ తీసుకున్నాడు.అనుమానం వచ్చి మళ్లీ తూకం వేయగా కిలో కు 50నుంచి 100 గ్రాములు తక్కువగా వచ్చిందని తెలిపాడు. అధికారులు ఎప్పుడూ ఇటువైపు కన్నెత్తి చూడడం లేదని దీంతో వ్యాపారులు ప్రజారోగ్యంతో చెలగాటమాడుతున్నారని, మాంసం ప్రియులకు జేబులకు చిల్లులు పెడుతున్నారని గ్రామస్తులు మండిపడుతున్నారు. దురుసుగా ప్రవర్తిస్తున్నారు. మాంసం వ్యాపారులు నాణ్యతలేని మటన్ విక్రయిస్తు ప్రజారోగ్యం తో చెలగాటమాడుతున్నారు.తూకం కూడా సరిగ్గా ఇవ్వడం లేదు.కిలో కు 50నుంచి100 గ్రాములు తక్కువ ఇస్తున్నారు.ఇదేమని అడిగితే దురుసుగా ప్రవర్తిస్తున్నారు.అధికారులు పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలి.

# స్కై నిర్విరామ 271వ అన్నదానం



**హైదరాబాద్ (జనంసాక్షి) :** ఆకలితో అలమటిస్తూ అనాథలు, నిరాశ్రయులు ఎందరో రాష్ట్ర రాజధాని మహానగరం భాగ్యనగరం రోడ్ల పక్కన ఫుట్ పాత్‌ల మీద జీవనం సాగిస్తున్నారు. వాహనంలో సంచరిస్తూ ఆకలితో అలమటిస్తున్న నిరాశ్రయులు, అనాథలు, అభాగ్యులను గుర్తించి వారికీ ఆహారం అందించామని స్కై ఫౌండేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ వై సంజీవ కుమార్ తెలిపారు. క్రమం తప్పకుండా నిర్విరామంగా కొనసాగిస్తున్న అన్నదాన కార్యక్రమాలు 271వ సంఖ్యకు చేరిందన్నారు. ఆనాథలు, నిరాశ్రయులను గుర్తించి వారికి ఆశ్రయం కలిపించి, ఆహారం, వైద్యం, బట్టలు అందించినట్టు తెలిపారు. అయితే వారి జీవితం వాళ్ల బతికేలా ప్రభుత్వం ప్రత్యేక శాఖను ఏర్పాటు చేసి చిన్నతరహా కుటీరపరిశ్రమలు నెలకొల్పి స్వయం ఉపాధి కల్పించేలా చర్యలు తీసుకోవాలని స్కై ఫౌండేషన్ తరపున కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ ఓ.పావని. సేవాసభ్యులు నేహా అన్సారీ, ఇర్ఫాన్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



# సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలి : ఖియాసుద్దిన్

## చిరువ్యాపారులకు 50పుష్కల బండ్ల పంపిణీ




**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):** సహాయాన్ని సద్వినియోగం చేసుకుని వృద్ధిలోకి రావాలని బార్గాహ్ తఃకిబాబా సజ్జదా సయ్యద్ షా ఖీయాసుద్దిన్ అన్నారు.ఆదివారం నారాయణ్‌పేట పట్టణంలో సఫా బేతుల్ మాల్ , రహ్బర్ ఫౌండేషన్ యొక్క ఆదర్శయాత్ర ఆధ్వర్యంలోఅర్హులైన 50 మందికి పుష్కల బండ్ల పంపిణీ చేశారు. నారాయణ్‌పేట్ టౌన్‌లో సఫా బేతుల్ మాల్ రహ్బర్ ఫౌండేషన్ సంయుక్తంగా, పేదరిక నిర్మూలన అర్హులైన వారికి ఆర్థిక స్వావలంబన కల్పించే ఉద్దేశంతో, సుమారు 8 లక్షల రూపాయల విలువైన 50 పుష్కల బండ్లను ఉచితంగా పంపిణీ చేసే విశేష కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమం మెట్రో గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో ఘనంగా జరిగింది. ఇందులో సఫా బేతుల్ మాల్ కేంద్ర కార్యాల యం నుండి మహమ్మద్ ఇష్తి శామ్నుద్దీన్ ఫైసల్ (ఈవెంట్ మేనేజర్), మహమ్మద్ దానిష్ (సర్వే ఆఫీసర్), మహమ్మద్ సమీర్, అబ్దుల్ మాజిద్, అబ్దుల్ రహీమ్, సయ్యద్ ఫయాజ్, ఎమ్.డి. హమీద్ తదితరులు పాల్గొన్నారు.ఈకార్యక్రమానికి ముఖ్య అతి థులుగా సయ్యద్ షా ఖియా సుద్దీన్ కాద్రీ , హాజీ మహమ్మద్ నవాజ్ మోసీ, అబ్దుల్ సీం అడ్వకేట్, అమీర్ఉద్దీన్ అడ్వకేట్ తదితరులు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఈవెంట్ మేనేజర్ మహమ్మద్ ఇష్తిశామ్నుద్దీన్ మాట్లాడు తూ, సమాజంలోని అర్హులైన వారికి గౌరవప్రదమైన ఉపా ధిని అందించడం తోపా టు, వారిని ఆర్థికంగా స్వతంత్రం గా మార్చడం ప్రధాన లక్ష్య మని అన్నారు. ఈ క్రమంలో, సఫా బేతుల్ మాల్ మరియు రహ్బర్ ఫౌండేషన్ కలిసి 50 పుష్కల బండ్లను పంపిణీ చేశారు, ఇందులో 35 పండ్ల బండ్లు, 15 కూరగాయల బండ్లు ఉన్నాయి.ఈ సందర్భంగా నారాయణ్ పేట్‌కు చెందిన సఫా బేతుల్ మాల్ రహ్బర్ ఫౌండేషన్ ప్రతినిధుల సేవలను అభినం దించి, కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమ ముగింపుసందర్భంగా,బాధ్యతగలవారు అర్హులైన వారు అందు కున్న ఈ సహాయాన్ని సద్వి నియోగం చేసుకుని స్వయం ఉపాధి దిశగా అడుగులు వేయాలనిసూచించారు.కార్యక్రమం విజయవంతం కావడం లో స్థానికంగా మోహమ్మద్ జాఫర్ చాంద్, మోహమ్మద్ తఖీ ఖరాదీ మొయజిన్, హాఫిజ్ మహమ్మద్ తఖీ, అబ్దుల్ రహీమ్ తదితరులు ముఖ్యపాత్ర వహించారు. చివరగా, మౌలానా ఫారూఖ్ బిన్ మఖాషిన్ ప్రార్థనతో కార్యక్రమం ముగించారు



స్నేహితుడి కూతురు వివాహానికి హాజరైన ఎమ్మెల్యే దంపతులు

**వనపర్తి బ్యూరో ఫిబ్రవరి 23 (జనంసాక్షి) :** చిరకాల మిత్రుడు కొత్తకోట మండల కేంద్రానికి చెందిన చీర్ల శేఖర్ కూతురు వివాహానికి ఆదివారం వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి, శారదా రెడ్డి దంపతులిద్దరూ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని కళ్యాణ సాయి గార్డెన్స్ లో నిర్వహించిన వివాహ మహోత్సవానికి హాజరైన ఎమ్మెల్యే దంపతులు శేఖర్ కుటుంబ సభ్యులతో వివాహ వివరాలను అడిగి తెలుసుకున్నారు.కుటుంబ సభ్యులతో పాటు ఫోటోలు దిగుతూ కాసేపు దంపతులకు ఇద్దరు సందడి చేశారు.కార్యక్రమంలో ఎమ్మెల్యే చిన్ననాటి మిత్రులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.పెద్దమందడి మండలం మద్దిగట్ల గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ సుశీల, నారాయణ గౌడ్ మనుమరాలు వివాహం కొత్తకోటలోని శివగార్డెన్స్ లో ఆదివారం నిర్వహించారు.ఈ వివాహ వేడుకకు వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి హాజరై నూతన వధూవరులు ఆశీర్వదించారు.

# పలు వివాహ వేడుకలలో పాల్గొన్న ఎమ్మెల్యే



**గద్వాల్ రూరల్ ఫిబ్రవరి 23 జనంసాక్షి :** జోగులాంబ గద్వాల నియోజకవర్గ పరిధిలోని ధరూర్,గట్టు, గద్వాల మండలాలలోని వివిధ గ్రామాల నందు జరిగిన వివాహ వేడుకలలో పాల్గొనీ నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించినా గద్వాల శాసనసభ్యులు బండ్ల క్రిష్ణ మోహన్ రెడ్డి.ఎమ్మెల్యేతో పాటు నాయకులు కార్యకర్తలు,యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వాహనదారులు రోడ్డు నిబంధనలు పాటించాలి

## చారకొండ ఎస్సై శంషుద్దీన్



**చారకొండ (జనంసాక్షి)** వాహనదారులు రోడ్డు నిబంధనలు పాటించాలని , నిబంధనలు అతిక్రమిస్తే చట్ట ప్రకారంగా చర్యలు తప్పవని చారకొండ ఎస్సై శంషుద్దీన్ హెచ్చరించారు. ఆదివారం మండల కేంద్రంలో కోదాడ- జడ్చర్ల జాతీయ రహదారిపై పలు వాహనాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వాహనదారులకు రోడ్డు నిబంధనలపై కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనదారులు తప్పనిసరిగా ఆర్సి, లైసెన్స్ ,ఇన్సూరెన్స్ వాహనాలకు సంబంధించిన పలు పత్రాలను వెంట ఉండాలన్నారు. మైనర్లకు వారి తల్లిదండ్రులు వాహనాలను ఇవ్వకూడదన్నారు. నెంబర్ ప్లేట్లు సక్రమంగా లేని 12 ద్విచక్ర వాహనాలపై చలానాలు వేసినట్లు ఎస్సై చెప్పారు. ఆటోలో పరిమితిని మించి ప్రయాణికులను తరలించొద్దని అన్నారు. తనిఖీల్లో హెడ్ కానిస్టేబుల్ నాగయ్య, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# బాధిత కుటుంబానికి కాంగ్రెస్ నాయకుల ఆర్థిక సహాయం



**ఉర్కొండ ఫిబ్రవరి 23 ( జనం సాక్షి ) :** మండలంలోని జకినాల పల్లి గ్రామానికి చెందిన తలసాని కృష్ణారెడ్డి అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాధారం మాజీ సర్పంచ్, కాంగ్రెస్ మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ద్యాప నిఖిల్ రెడ్డి , జకి నాలపల్లి మాజీ సర్పంచ్ తలసాని అనిల్ రెడ్డి మృతుడి కుటుంబానికి కాంగ్రెస్ నాయకుల ద్వారా పదివేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచులు కృష్ణారెడ్డి, చంద్రయ్య, నాయకులు మహేష్, నరేందర్ రెడ్డి, రమాకాంత్ రెడ్డి, గోపాల్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, కిశోర్ తదితరులు ఉన్నారు.

# మేఘారెడ్డి అభయ హస్తం ద్వారా ఆర్థిక సాయం



**రేవల్లి (జనంసాక్షి) :** గోపాల్ పేట్ మండల కేంద్రంలోని బంగారమ్మ గడ్డ కు చెందిన నల్లబోతుల బాలమ్మ (83) గత కొన్ని రోజుల నుండి అనారోగ్య బాధపడుతూ మరణించారు. ఈ విషయం తెలుసుకున్న టౌన్ అధ్యక్షులు శివన్న, గోపాల్ పేట్ ఉమ్మడి మండలాల ఇంచార్జ్ సత్య శీలారెడ్డి తెలుపగా వనపర్తి ఎమ్మెల్యే మేఘరెడ్డి అభయాసం ద్వారా బాలమ్మ కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఏస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ కొంకి వెంకటేష్, మాజీ ఎంపీపీ చంద్రశేఖర్, వెంకటయ్య, మాజీ ఎంపిటిసి మేస్త్రి బాలయ్య, శ్రీరాములు, కృష్ణయ్య, కొంకలి వెంకటేష్, మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ ప్రవీణ్ కుమార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# విహెచ్‌పీ జిల్లా అధ్యక్షులుగా డాక్టర్ రాంబాబు

## బజరంగ్దళ్ జిల్లా అధ్యక్షులుగా వడ్ల శ్రావణ్





**నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):** నారాయణపేట జిల్లా విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులుగా డాక్టర్ రాంబాబు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఇదివరకు ఈయన గణేష్ ఉత్సవ సమితి అధ్యక్షులుగా కొనసాగారు. హైదరాబాదులోని కోటి విశ్వహిందూ పరిషత్ కార్యాలయంలో ఆదివారం జరిగిన ప్రాంత విశ్వహిందూ పరిషత్ సమావేశంలో డాక్టర్ రాంబాబును విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులుగా నియమించారు.అలాగే బజరంగ్దళ్ నారాయణపేట జిల్లా అధ్యక్షులుగా వడ్ల శ్రావణ్ కుమార్ ను నియమించారు. ఇదివరకు ఈయన బజరంగ్దళ్ ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షులుగా పనిచేశారు. అదేవిధంగా జిల్లా కేంద్రానికి చెందిన కన్నా శివకుమార్ ను విశ్వహిందూ పరిషత్ జిల్లా కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన వారు హిందూ ధర్మ పరిరక్షణ కోసం పాటుపడాలని..హిందూ జాగృతి కోసం కృషి చేయాలన్నారు.